జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
ఆదివారం
10 05 2026
సంపుటి 1 సంచిక 167
పేజీలు : 04
PRGI No : TGTEL/25/A4195









### మాజీ మంత్రి గంగుల
## హౌస్ అరెస్ట్

**దశ, కరీంనగర్:** కరీంనగర్లో రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అనుచరులు కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి నేపథ్యంలో నేడు కరీంనగర్ బంద్కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ బంద్లో పాల్గొనకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా

..మిగతా 4వ పేజీలో →

### జనాభాకు అనుగుణంగా
# మౌలిక వసతులు
## ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి



**దశ, హైదరాబాద్:** గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల పై రాష్ట్ర సచివాలయంలో జరిగిన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్ లో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. నగరాన్ని ట్రాఫిక్ రహిత, పార్కింగ్ సమస్య రహిత, పొల్యూషన్ రహిత నగరంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు.
రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం మొత్తం తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా వర్గీకరించి, అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నాం. మూసీ రివర్ ఫ్రంట్ ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానించ బోతున్నామని అన్నారు. ఈ సమావేశానికి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసుల రెడ్డి అధ్యక్షత వహించగా, పలువురు ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్**

హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్పోర్ట్ సిస్టమ్ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డ ఏరియాను సర్వీస్ సెక్టార్గా గుర్తించామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్ 2047 మాస్టర్ ప్లాన్ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం

..మిగతా 4వ పేజీలో →



### నేడు రాష్ట్రానికి
# ప్రధాని మోడీ!
## ప్రధాని పర్యటన షెడ్యూల్ ఇదే

**దశ, హైదరాబాద్:** ప్రధానమంత్రి మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి తెలంగాణ వస్తున్నారు. దీని కోసం తెలంగాణ బీజేపీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ పర్యటన రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కీలకమైన మలుపుగా భావిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల తర్వాత పూర్తి ఉత్సాహంతో ఉన్న భారతీయ జనతా పార్టీ శ్రేణులు, ప్రధాని రాకకు పురస్కరించుకొని భారీ ఏర్పాట్లు చేశాయి. ఈ పర్యటన కేవలం రాజకీయ ప్రాధాన్యత కలిగింది. సుమారు 8వేల కోట్ల విలువైన అభివృద్ధి ఫలాలను తెలంగాణ ప్రజలకు అందించే లక్ష్యంతో సాగుతుంది. ప్రధాని మోదీ ఈ పర్యటనలో భాగంగా వివిధ కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఇవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలను కల్పించే అవకాశం ఉంది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వద్ద 2,360 కోట్లతో అభివృద్ధి చేయనున్న ఈ స్మార్ట్ సిటీకి ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఇది పారిశ్రామిక రంగంలో తెలంగాణకు కొత్త దిశకు చూపించనుంది. 3175 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న గూడెబెల్లూరు మహబూబ్నగర్

..మిగతా 4వ పేజీలో →




### మూసీలో పడిపోయిన
## మహిళను కాపాడిన హైడ్రా

**దశ, హైదరాబాద్:** అంబార్పేటలోని గోల్నాక సమీపంలో మూసీలో పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను హైడ్రా కాపాడింది. ఉదయం 10.51 గంటలకు హైడ్రా కంట్రోల్ రూమ్ కు ఫోన్ రాగా.. 11.07 గంటలకు హైడ్రా బృందాలు అక్కడకు చేరుకున్నాయి. అంబర్పేట్ సమీపంలోని గోల్నాక, భాగ్యనగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఇందిర (49) శుక్రవారం రాత్రి మూసీలో పడిపోయింది. ఆ సమీపంలో ఒడ్డుకు చేరే అవకాశం లేని చోట.. చెట్లు అడ్డం ఉన్న చోట మూసీలోకి ఆమె జారి పడిపోయింది. రాత్రంతా ఆమె మూసీలోనే భయం భయంగా గడిపింది. కేకలు వేసినా ఎవరికీ

..మిగతా 4వ పేజీలో →


### మూసీ నది సుందరీకరణకు
# ముహూర్తం ఖరారు



## ఆగస్ట్ నుంచి మూసీ ప్రాజెక్టు పనులు ప్రారంభం
### తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు
### 2027 డిసెంబర్ నాటికి పూర్తి

**దశ, హైదరాబాద్:** మూసీ నది సుందరీకరణకు ముహూర్తం ఖరారైంది. ఈ ఏడాది ఆగస్ట్ నుంచి మూసీ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయి. మూసీ ప్రాజెక్టుపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ వివరాలను అధికారులు మంత్రులకు అందజేశారు. ఈ నేపథ్యంలో తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఆగస్ట్ నుంచి పనులు ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.మూసీ నది సుందరీకరణ దిశగా అడుగులు పడుతున్నాయి. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టు నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమై వివిధ అంశాలపై చర్చించింది. ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ పరిశీలించింది. ఈ నేపథ్యంలోనే తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. తొలి దశ పనులకు సంబంధించి ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకుతో చర్చలు ముగిసినట్లు అధికారులు మంత్రులకు తెలియజేశారు.మరోవైపు ప్రాజెక్టు తొలిదశలో నిర్మాణాలపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్ల మేరకు పనులు ప్రారంభించాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులను

..మిగతా 4వ పేజీలో →



### బీసీ కులగణన చేపట్టాలని
## వీహెచ్ నిరసన దీక్ష
### బీసీ కులగణనకు డిమాండ్

**దశ, హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆమరణ నిరాహారదీక్షను ప్రారంభించారు. హైదరాబాద్లోని తన నివాసంలో ఆయన దీక్షకు దిగారు. బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆయన దీక్షను ప్రారంభించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా

..మిగతా 4వ పేజీలో →

### సముద్రంలో అంతు చిక్కని
# అంట వైరస్



### అట్లాంటి సముద్రంలోని కానరీ ఐలాండ్స్ కు ప్రయాణిస్తున్న నౌకలో అంట అనే వైరస్ కలకలం

**వైరస్ వల్ల ఇప్పటికే ముగ్గురు మృతి**

**ఈ ఓడలో దాదాపు 23 దేశాలకు సంబంధించిన ప్రయాణికులు**

**తీవ్రమైన జ్వరం.. విపరీతమైన కండరాల నొప్పి.. భరించలేని దగ్గు.. ఊపిరి తిత్తులలో నీరు చేరడం వంటివి ఈ వ్యాధి లక్షణాలు**

**ఈ వ్యాధి సోకితే బతకడం కష్టమంటున్న వైద్యులు** 4లో






### సైబర్ నేరాల్లో..
# హైదరాబాద్ టాప్

**తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం, ఆన్లైన్ గేమింగ్, వ్యసనాల కారణంగా చిన్నారులు నేరాల బాట**

**12-14 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లలు చిన్న చిన్న దొంగతనాల నుండి హత్యలు, అరాచకాలు**

**దశ, హైదరాబాద్:** దేశంలోని ప్రధాన నగరాలతో పోటీపడుతూ హైదరాబాద్లో నేరాల రేటు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (NCRB) విడుదల చేసిన 2024 నివేదిక ప్రకారం, నగరంలో ఆర్థిక నేరాలు, సైబర్ మోసాలు , చిన్నారులపై జరుగుతున్న అరాచకాలు పెరిగాయి.తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం, ఆన్లైన్ గేమింగ్, , వ్యసనాల కారణంగా చిన్నారులు నేరాల బాట పడుతున్నారు. ముఖ్యంగా 1214 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లలు చిన్న చిన్న దొంగతనాల నుండి హత్యలు, అరాచకాల వరకు పాల్పడుతుండటం గమనార్హం. 2023లో చట్టంతో విభేదించిన బాలల కేసులు 180 నమోదు కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 316కు చేరింది.ఆర్థిక నేరాల విషయంలో ముంబై

..మిగతా 4వ పేజీలో →



### బండి సంజయ్ కొడుకుపై
## పోక్సో కేసు 4లో
### లైంగిక వేధింపుల వివాదంలో బండి కుమారుడు బండి భగీరథ్

## హెడ్ కానిస్టేబుల్ కూతురు ఐఎఫ్ఎస్‌కు ఎంపిక

❖ *తండ్రి–కూతురిని సన్మానించిన ఎస్పీ నరసింహ ఐపీఎస్*




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ చల్లా యాదగిరి కూతురు యామిని ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ (ఐఎఫ్ఎస్) కు ఎంపిక కావడంతో జిల్లా పోలీస్ శాఖలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, ఆయన కూతురు యామినిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట రూరల్ సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, విధి నిర్వహణలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ కుటుంబానికి సమయం కేటాయిస్తూ పిల్లలను ఉన్నత చదువులు చదివించడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది తమ పిల్లల భవిష్యత్తుపై దృష్టి సారించి వారికి సరైన దిశానిర్దేశం చేస్తే ఉన్నత లక్ష్యాలను సాధించగలరని అన్నారు. ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్‌కు ఎంపికైన యామినిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తూ, పరీక్షలకు ఎలా సన్నద్ధమయ్యారో, శిక్షణ విధానం ఎలా కొనసాగించారో అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారికి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. కూతురు సమక్షంలో హెడ్ కానిస్టేబుల్ యాదగిరిని సన్మానించిన ఎస్పీ, మంచి లక్ష్యాన్ని సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంక్షేమ ఆర్ఎస్ఐ సాయిరాం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం నూతన డిప్యూటీ కమిషనర్ సంతోష్ కుమార్ ని కలిసిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి



**దశ, ఓయూ :** తెలంగాణ కేంద్ర విద్యాలయం (కెవిఎస్) నూతన డిప్యూటీ కమిషనర్ సంతోష్ కుమార్ ని సికింద్రాబాద్ తన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి అడ్మిషన్లు ప్రక్రియ కొనసాగించాలని డైరెక్టర్ కు విజ్ఞప్తి చేశారు డిప్యూటీ కమిషనర్ సంతోష్ కుమార్ సానుకూలంగా స్పందించి సీట్ల కేటాయింపులో అందరికీ సానుకూలంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిలు, రమేష్, రాజు, చరణ్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కండి



**దశ సూర్యాపేట ప్రతినిధి :** స్వీయ జనగణనలో ఒక్క రోజే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. 2027 జనగణనలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్నదని తెలిపారు. ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. https://se.census.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా ఇంటి వద్ద నుండే సులభంగా స్వీయ గణన నమోదు చేసుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి సులభంగా నమోదు చేయవచ్చని, నచ్చిన భాషను ఎన్నుకొని వివరాలు నమోదు చేయాలని తెలిపారు.

గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన స్వీయ గణన ఆన్లైన్ నమోదు కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగుస్తుందని స్పష్టంచేశారు. జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి జనగణన నిర్వహిస్తారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ చేపడతారని తెలిపారు. దేశ ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి, వనరుల పంపిణీకి జనగణన కీలకమని కలెక్టర్ తెలిపారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్నవారు కూడా తమ ప్రస్తుత నివాసం నుండే వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు. జనగణన సందర్భంగా అందరూ తమ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించాలని కోరారు. ఈ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, జనాభా లెక్కలకు మాత్రమే ఉపయోగించబడతాయని స్పష్టం చేశారు. ఆన్లైన్ నమోదు తదుపరి ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని, అట్టి నంబర్ ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు. ఒక్క రోజే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలందరూ స్వీయ గణనలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# యాదవ సహకార కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

❖ *ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు కృతజ్ఞతలు*

❖ *జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంటల జంగయ్య యాదవ్*



**దశ, ఓయూ:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా యాదవ సహకార కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా, తొలిసారిగా చైర్మన్‌ను నియమించడం యాదవుల సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు శుభసూచకమని సమితి పేర్కొంది.

శనివారం ఈ మేరకు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంటల జంగయ్య యాదవ్ ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రభుత్వానికి కృతజ్ఞతలు యాదవుల చిరకాల ఆకాంక్షను గౌరవించి, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కు జంగయ్య యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యాదవుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేయడం అభినందనీయమని కొనియాడారు. కేవలం కార్పొరేషన్ ఏర్పాటుతోనే సరిపెట్టకుండా.. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించి యాదవ సమాజ అభివృద్ధికి తో డ్పాటునందించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. హదరాబాద్ నగరం కోకాపేటలోని యాదవసంఘ భవనాన్ని ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలని జంగయ్య యాదవ్ కోరుతున్నారు.

**నూతన చైర్మన్లకు శుభాకాంక్షలు**

యాదవ సహకార కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్న ఎం. రఘునాథ్ యాదవ్, వైస్ చైర్మన్ జి. భాస్కర్ యాదవ్లకు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తరఫున ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే..గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్‌గా నియమితులైన సరిత తిరుపతయ్య,పశు సంవర్ధక అభివృద్ధి సహకార చైర్మన్‌గా ఎంపికైన చరణ్ కౌశిక్ యాదవ్లకు కూడా సమితి అభినందనలు తెలిపింది. వీరంతా తమ పదవుల ద్వారా యాదవుల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిగె శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు ధనశ్రీ సింహా యాదవ్ తదితరులు పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు.



## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీలకమైన పాత్ర పొన్నం ప్రభాకర్ ది..

❖ *బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి*

**దశ, ఓయూ:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పొన్నం ప్రభాకర్ క్రియాశీలకమైన పాత్ర పోషించారని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి కొనియాడారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ కలిసిన సందర్భంగా హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి కుందారం గణేష్ చారి కలిసి మంత్రికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు.

అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్లమెంటు సభ్యుడు, రాష్ట్ర మంత్రిగా పొన్న ప్రభాకర్ ఎదిగారని తెలిపారు. రాష్ట్ర మంత్రిగా బడుగు బలహీన వర్గాల ప్రజలందరి కొరకు ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో తాటికొండ విక్రమ్ గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, అనంతజు బ్రహ్మచారి, తాటికొండ శ్రీనివాస్ చారి, ఎల్లంకి వెంకటేష్, భాస్కర్, నరేష్, జాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అకారణంగా దోబి కార్మికురాలిని విధుల నుంచి తొలగించడం అన్యాయం



❖ *చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్త కొండ శ్రీలక్ష్మి*

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** గత 23 సంవత్సరాలుగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో దోబి వృత్తి చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న దోబి కార్మికురాలు అక్కినపల్లి జానకి ని అకారణంగా విధుల నుంచి తొలగించడంతో ఆమె కుటుంబం రోడ్డున పడిందని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్త కొండ శ్రీలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని ఇందిరా పార్క్ లో విలేకరుల సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మిషనరీ దోబి కాంట్రాక్ట్ ఫారుఖ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రావణ్, ఆర్ఎం జనార్ధన్ లు జానకి పై నోటికి వచ్చినట్లు దుర్భాషలాడుతూ ఆమెను విధుల నుంచి తొలగించడం అన్యాయం అన్నారు. రోగుల దుస్తులు, ఇతర రక్తపు మరకలు ఉన్న వస్త్రాలను ఉతికే జానకిని, ఎందుకు నన్ను తొలగించారని ఆమె అడగడంతో వ్యక్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వారు బూతులు తిడుతున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్, సూపరింటెండెంట్, ఆర్ఎంలు తమకు రాజకీయ అండ ఉందని తమను ఎవరు ఏం చేయలేరని, ఎవరికి చెప్పకుంటావో చెప్పుకొమ్మని బెదిరింపులకు దిగితున్నారని ఆరోపించారు. తక్షణమే దోబి కార్మికురాలు అక్కినపల్లి జానకి ని విధుల్లోకి తీసుకోవాలని లేదంటే తమ కులస్తులు లక్షల్లో ప్రభుత్వ ఆసుపత్రులను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో దోబి కాంట్రాక్ట్ లను చాకలి కులస్తులకు మాత్రమే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ గీత, మర్రిపల్లి స్వప్న, శ్రావణి, మర్రిపల్లి మల్సూర్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో ఘనంగా లక్ష మల్లెల పూజ

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్స వంలో భాగంగా శనివారం 2వ రోజు వేద పండితులు ధరూరీ రామానుజా చార్యుల ఆధ్వర్యంలో ఘనంగా లక్ష మల్లెల పుష్పార్చన నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకం నిర్వహించి, నూతన పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. స్వామి వారికి అష్టోత్తర పూజలు నిర్వహించి, వడమాల సేవ కార్యక్రమం నిర్వహించారు.



దేవాలయ ప్రాంగణం లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం వద్ద సామూహిక లక్ష మల్లెల పూజ లతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. హనుమజయంతి వేడుకల సందర్భంగా ధరూరీ శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వ హించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజుల పాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో భాగంగా 3వ రోజు ఆదివారం లక్ష నాగవల్లి దళార్చన పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12 మంగళ వారం 5వ రోజు హనుమ జయంతి సందర్భంగా ఉదయం 8 నుండి 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరా ధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన, స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్క రణ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి ఆరగింపు మంగళా శాసనం, తీర్థ ప్రసాదముల తోపాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమ జయంతి ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పి లక్ష్మణరావు, అర్చకులు ధరూరి పవన్ కుమార్ ఆచార్యులు, ధరూరీ శ్రీనాథచార్యులు, శ్రీకాంత్ శర్మ, శ్రీనివాసచార్యులు, శ్రీ వాసవి సేవాసమితి అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్, శ్రీరంగం రాము, పబ్బా ప్రకాశరావు, పబ్బా రామమూర్తి, జయప్రద, కొత్త రజిని, బచ్చు నీరజ, పద్మ, సునీత, పురం నాగరాజు, నారాయణ రావు, కిరణ్ గౌడ్, మద్దేకుంట్ల లావణ్య, సతీష్, నాగలక్ష్మి, అన్నపూర్ణ, అరుణ, కనక లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## క్రైస్తవులకు ప్రత్యేక గ్రేవ్ యార్డులకు స్థలం కేటాయించాలి

**దశ, ఓయూ :** క్రైస్తవులకు స్మశాన వాటికలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి డేవిడ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో లాలాపేటలోని లోగోస్ గాస్పల్ చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రైస్తవ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడుతూ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం తార్నాక డివిజన్ పరిధిలోని క్రైస్తవులకు గత కొన్ని సంవత్సరాలుగా స్మశాన వాటికలు లేక క్రైస్తవులు మరణించిన సమయంలో సమాధి స్థలం దొరకక అంతిమ సంస్కార కార్యక్రమాల కోసం ఎన్నో ప్రయాసలు పాడాల్సి వస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే స్మశాన వాటిక స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రెవరెండ్ డాక్టర్ జి సుదర్శన్, రెవరెండ్ ఆచార్య అహరోన్ తీగుళ్ల, దయానంద్, ఎండి డేవిడ్ రాజ్, రెవరెండ్ జాన్ ప్రశాంత్, జి బ్రెయిన్ నార్డ్, రెవరెండ్ k. రాజేష్ ,ఎం ప్రభాకర్, సిహెచ్ జార్జ్ తదితరులు ఉన్నారు.



# జిల్లాలో లాడ్జిలను నడిపించే యాజమాన్యాలు నిబంధనలను కచ్చితంగా పాటించాలి






❖ భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**దశ, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** కొత్తగూడెం IMA ఫంక్షన్ హాలులో జిల్లాలోని లాడ్జిల యజమానులకు అవగాహనా సదస్సును శనివారం ఏర్పాటు చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో లాడ్జిలను నడిపించే యజమానులు నేరచేదనలో, నేరాలను నియంత్రించడంలో పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాలులో లాడ్జిల నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎస్పీ వారికి పలు సూచనలను చేశారు. లాడ్జిలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఖచ్చితమైన నియమ నిబంధనలను పాటిస్తూ సామాజిక బాధ్యతను కలిగి ఉండి పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా లాడ్జీ యాజమాన్యాలకు పలు సూచనలను చేశారు. లాడ్జిల యాజమాన్యాలు పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు ప్రతి అతిధి నుండి ఖచ్చితంగా ప్రభుత్వం జారీ చేసిన ఏదో ఒక గుర్తింపు కార్డు (ఆధార్, ఓటర్ ఐడి, పాస్పోర్ట్ & డ్రైవింగ్ లైసెన్స్) తీసుకోవాలి. లాడ్జీలో చేరే వారి పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నంబర్, వచ్చిన సమయం మరియు వెళ్ళే సమయాన్ని రిజిస్టర్లో స్పష్టంగా నమోదు చేయాలి.

గదుల్లో ఉన్న వారిని కలవడానికి వచ్చే విజిటర్లను నేరుగా లోపలికి పంపకూడదు. రిసెప్షన్ వద్ద వారి వివరములు, ఫోన్ నంబర్ నమోదు చేసుకున్న తర్వాత పంపాలి. విదేశీయులు ఎవరైనా లాడ్జిలో స్టే చేస్తే, వారి వివరములు 24 గంటల లోపు ఆన్లైన్ ద్వారా (FormC) రూపంలో పోలీసులకు సమర్పించాలి. ప్రతిరోజు ఉదయం 6.00 గంటలకు రిజిస్టర్లోని సమాచారము, గుర్తింపు కార్డుల జిరాక్స్ కాపీలను సంబందిత పోలీస్ స్టేషన్లో సమర్పించాలి. ఎంట్రన్స్, రిసెప్షన్ మరియు కారిడార్, బయటవైపు రోడ్డు కనిపించే విధంగా, రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా కనిపించేలా పని చేసే స్థితిలో ఉన్న CCTV కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. వీటి ఫుటేజిని కనీసం 30 రోజుల వరకు భద్రపరచాలి. అనుమానాస్పదంగా అనిపించే లగేజిని తనిఖీ చేయాలి. అధిక మొత్తంలో బ్యాగులు లేదా అనుమానిత వస్తువులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

అనుమానిత వ్యక్తులు ఎవరైనా ఉన్నా లేదా తప్పుడు వివరాలు ఇస్తున్నారని అనిపించినా, లాడ్జి గదుల్లో మద్యం సేవించడం, జూదం ఆడటం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా. అపరిచిత వ్యక్తులు గ్రూపులుగా వచ్చి బస చేసినా వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కి లేదా డయల్ 100కు సమాచారం అందించాలి. స్థానిక పోలీస్ స్టేషన్ మరియు SHO నంబర్లను ఎల్లప్పుడూ రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచుకోవాలి. పోలీసులు ఎవరైనా నిందితుల కోసం గాలిస్తున్నపుడు, వారికి సహకరించాలి. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి మరియు మంటను అదుపు చేసే వస్తువులను అందుబాటులో ఉంచుకోవాలి. అత్యవసర ఎగ్జిట్ ను కలిగి ఉండాలి.

రిసెప్షన్ డెస్క్ క్రింద అత్యవసర అలారం ఏర్పాటుచేసుకోవాలి. ఏదైనా ప్రమాదం లేదా గొడవ జరిగినప్పుడు దాన్ని నొక్కితే వెంటనే అలారం మోగేలా లేదా దగ్గరలోని పోలీస్ స్టేషనుకు సమాచారం వెళ్ళేలా ఉండాలి. సిబ్బంది యొక్క వివరములు, వారి పూర్వాపరాలను పోలీసు వెరిఫికేషన్ చేయించుకోవడం మంచిది. లాడ్జిలో సెక్యూరిటీ గార్డులను నియమించుకుంటే, వారు గుర్తింపు పొందిన ఏదైనా సెక్యూరిటీ ఏజెన్సీకి చెందిన వారై ఉండాలి. వారి వెరిఫికేషన్ తప్పనిసరిగా చేసి ఉండాలి. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే, చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, లాడ్జి లైసెన్సు రద్దు చేయబడుతుందని తెలిపారు.



## పశువుల అక్రమ రవాణాపై అవగాహన

- ఏడూళ్లబయ్యారం సీఐ వెంకటేశ్వరరావు

**దశ, పినపాక:** పినపాక మండలం ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌లో పశువుల అక్రమ రవాణాపై అవగాహన సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ, పాల ఉత్పత్తుల అవసరాల కోసం పశువులను రవాణా చేయాలంటే వెటర్నరీ శాఖ అనుమతి, పంచాయతీ కార్యదర్శి నుంచి రహదారి పత్రం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే వాహనాల్లో పశువులకు సరిపడా స్థలం, గాలి, వెలుతురు, ఆహారం ఉండేలా ఫిట్నెస్ కలిగిన వాహనాల్లోనే రవాణా చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం ఎస్సై సురేష్, వెటర్నరీ వైద్యులు ఉజ్వల, వాసంతి, గ్రామస్తులు పాల్గొన్నారు.




కొత్తగూడెం పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ గారి విగ్రహం ముందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు గారు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ప్రజలు ఇచ్చిన తీర్పును గవర్నర్ తూట్లు పొడుస్తున్నారని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అయితే విజయ్ కి మద్దతు ఇచ్చిందో అప్పుడు జీర్ణించుకోలేని కేంద్ర మంత్రి అమిత్ షా గారు గవర్నర్ గారిని ప్రభావితం చేసి విజయ్ గారిని సీఎం కాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఖూనీ చేస్తుందని అన్నారు. అలాగే బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన విజయ్ గారు ఇవాళ కాంగ్రెస్ పార్టీ అండగా ఉందని దీనికి వామపక్ష పార్టీలు కూడా మద్దతు తెలపడం నిజంగా సంతోషమని అన్నారు. మిత్రపక్షల ఐక్యతను దెబ్బతీసేందుకు గవర్నర్ చేస్తున్న కుట్రను వెంటనే వెనక్కు తీసుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అంబేద్కర్ గారు రాసించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ యువతపై ఉందని తెలియజేశారు.

# మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావును కలిసిన మాజీ MP నామా నాగేశ్వరరావు

**దశ, కొత్తగూడెం:** కొత్తగూడెం కార్పొరేషన్ పాల్వంచ ఉమ్మడి ఖమ్మం జిల్లా BRS పార్టీ మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు పాల్వంచ పట్టణంలోని పలు ప్రైవేటు కార్యక్రమాలకు హాజరవుతున్న సందర్భంగా పాత పాల్వంచలోని మాజీ మంత్రివర్యులు మరియు BRS పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు వాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా BRS పార్టీ పాల్వంచ పట్టణ మండల నాయకులు నామా నాగేశ్వరరావుకి పూలబొకేతో స్వాగతం పలికారు అనంతరం వనమా వెంకటేశ్వరరావును కలుసుకున్న నామ నాగేశ్వరరావు పలు విషయాలు చర్చించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో BRS జెండా ఎగరాలి అంటే వనమా గారి సేవలు ఎంతో అవసరమని



అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కోసం అంకితభవన్తో పనిచేయాలని రాబోయేది మన BRS ప్రభుత్వం అని పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన చురుగ్గా పాల్గొనాలని దిశా నిర్దేశందేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, పాల్వంచ మండల మాజీ అధ్యక్షులు, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, BRS (39)వ డివిజన్ కార్పొరేటర్ గోవాడ గుణచరిత్ BRS (7)వ డివిజన్ కార్పొరేటర్ సింధు తపస్వి, BRS (32) వ డివిజన్ కార్పొరేటర్ గుగులోత్ రాంబాబు, కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, మాజీ ఎంపీపీ సరస్వతి, ఉర్దుగా మాజీ చైర్మన్ అన్వర్ భాష, BRS పార్టీ పాత పాలంచ ఇంచార్జ్ ముత్యాల ప్రవీణ్, దాసరి నాగేశ్వరరావు, భూక్య వీరన్న, శంకర్, జూపెల్లి దుర్గాప్రసాద్, హర్షవర్ధన్, ప్రభాకర్ రెడ్డి, పత్తిపాటి శ్రీను, దాసరి సురేష్, బిఎల్ నాయుడు, వంశీ, బొదుగుల శ్రీధర్, కంచర్ల రామారావు, అఖిల్, సేమియా, కాలం రాజమ్మ, ఏనుగుల శీను, ఆర్ఎంపి శీను, హైమద్, బత్తుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కార్మికులకు మజ్జిగ పంపిణీ




**దశ, పినపాక:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బోటుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు BRS పార్టీ మండల నాయకులు కొండేరు రాము ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. బోటిగూడెం సర్పంచ్ నూప బాపనమ్మ చేతులమీదుగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేపించారు. ఎండ తీవ్రత దృష్ట్యా కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నూప రమణ, సోంబోయిన నవ్య, BRS పార్టీ నాయకులు వారా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభం

❖ దళిత నాయకులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు భద్రాద్రి డిసిసి అధ్యక్షులు దేవి ప్రసన్న, అబ్జర్వర్ వెంకట నరసయ్య

**దశ, కొత్తగూడెం:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్సైర్మన్, కమిటీలను రద్దు చేసి కొత్త కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అబ్జర్వర్ గా వెంకట నరసయ్యను నియమించిన ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు దేవి ప్రసన్నని కలిశారు. ఈ సందర్భంగా వెంకట నరసయ్య మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా డిసిసి ఆదేశాల మేరకై నూతన భద్రాద్రి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్లు కొరకు దళిత నాయకులు 1552026 శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు డిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్యాంపు కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు దేవి ప్రసన్న మరియు అబ్జర్వర్ వెంకట నరసయ్య వారి సమక్షంలో అప్లికేషన్ స్వీకరించడం జరుగుతుందన్నారు. భద్రాద్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చి అప్లికేషన్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన BRS పార్టీ జిల్లా నాయకురాలు కాపు సీతాలక్ష్మి



**దశ, కొత్తగూడెం:** కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకే స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ దంపతులు శనివారం పలు శుభకార్యాలకు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. సుజాతనగర్ మండల మాజీ ఎంపీపీ విజయలక్ష్మి శ్రీరామ్ దంపతుల ప్రథమ కుమారుడి వివాహానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. అనంతరం చిట్టిరామవరంలో కానిస్టేబుల్ నిరోషా ప్రేమ్ కుమార్ దంపతులకు శుభాకాంక్షలు చెప్పారు. గౌతంపూర్ సింగరేణి ఎంప్లాయ్ జీ. వెంకట్రావు కుమారుడి వివాహానికి అలాగే రుద్రంపూర్లో ఆర్ సి ఓ ఏ క్లబ్ జరిగిన సింగరేణి ఎంప్లాయ్ హారిక వివాహ వేడుకకు హాజరై ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, చింతలపూడి జగన్, లచ్చిరాం, పూర్ణ, ఖాజా భక్ష్, మనోజ్, షణ్ముఖ సాయి, హరి, షోయబ్, చందు, వినీత్, సుజాత, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి స్వాధీనం

❖ రూ.10.52 లక్షల విలువైన మత్తు పదార్థం పట్టివేత

**దశ, భద్రాచలం :** ఒడిశా నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న భారీ మొత్తంలో గంజాయిని ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరిని అదుపులోకి తీసుకోగా, మరో స్కూటీకి సంబంధించిన వ్యక్తుల కోసం గాలింపు చేపట్టారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ సీఐ సిహెచ్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు భద్రాచలం ఆర్టీఏ కార్యాలయం సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వస్తున్న టీవీఎస్ జూపిటర్ స్కూటీ (టీజీ 30 4932)ను ఆపి తనిఖీ చేయగా, అందులో 5.360 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. ఈ గంజాయిని ఒడిశా నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాకు తరలిస్తున్న ఉడుత నవీన్, పంజాల మణికంఠలను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో సమీపంలో అనుమానాస్పదంగా పార్క్ చేసి ఉన్న సుజుకి యాక్సెస్ స్కూటీ (ఏపీ 40 జేబీ 2097)ని తనిఖీ చేయగా, అందులో మరో 12.290 కిలోల ఎండు గంజాయి గుర్తించారు. ఈ గంజాయికి సంబంధించిన వ్యక్తులు పరారీలో ఉన్నట్లు భావిస్తున్న అధికారులు, వారి కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తంగా రెండు స్కూటీల్లో 17.650 కిలోల ఎండు గంజాయి, రెండు స్కూటీలు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ.10.52 లక్షలుగా అధికారులు అంచనా వేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, వాహనాలను తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుళ్లు వెంకన్న, శివకుమార్, ప్రసన్నకుమార్, తిరుపతి, ఉపేందర్ పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రానికి ప్రధాని మోడీ!



**మొదటి పేజీ తరువాయి**

జాతీయ రహదారి పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేయనున్నారు. 611 కోట్లతో మల్లాపూర్ వద్ద ఏర్పాటు చేయనున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టెర్మినల్‌కు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. 1243 కోట్లతో పూర్తి చేసిన కాజీపేటవిజయవాడ ట్రిపులింగ్ పనులకు ప్రధాని జాతీకి అంకితం చేస్తారు.వరంగల్ జిల్లలో 200 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఈ టెక్స్ టైల్ పార్క్ తెలంగాణ చేనేత, వస్త్ర రంగానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావడానికి సహాయపడుతుంది. ప్రధాని మోడీ ఆదివారం మధ్యాహ్నం తెలంగాణకు చేరుకోనున్నారు. ఆయన పర్యటన అత్యంత పకడ్బందీగా సాగేలా అధికారులు షెడ్యూల్ ఖరారు చేశారు. మధ్యాహ్నం 2.50 గంటలకు కర్ణాటక నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్ పోర్ట్ చేరుకుంటారు. హెలీకాప్టర్ ద్వారా మధ్యాహ్నం 3.30 గంటలకు హెచ్‌ఐసీసీకి చేరుకొని అక్కడ 8000కోట్ల విలువై వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. సాయంత్రం 4.10 నిమిషాలకు హైటెక్ సిటీ ప్రాంతంలో కొత్తగా నిర్మించిన సింధూ ఆసుపత్రిని ప్రారంభిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. పర్యటన ముగించుకని బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో గుజరాత్‌లో జామ్‌నగర్‌కు బయల్దేరారు. ప్రధాని పర్యటన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు

# సముద్రంలో అంతు చిక్కని అంట వైరస్



## అట్లాంటి సముద్రంలోని కానరీ ఐలాండ్స్ కు ప్రయాణిస్తున్న నౌకలో అంట అనే వైరస్ కలకలం

**దశ, హైదరాబాద్:** సముద్రంలో ఎన్నో రకాల జంతువులు ఉంటాయి. వాటితో పాటు కంటికి కనిపించని జంతువులు కూడా ఉంటాయి. ఈ భూభాగంలో ఉన్న సముద్రాలలో శాస్త్రవేత్తలు నిత్యం పరిశోధనలు చేస్తూనే ఉంటారు. సముద్రంలో అంతుచిక్కని జంతువులతోపాటు.. అంతకుమించిన రహస్యాలు ఉంటాయి. మనిషి జీవితానికి సంబంధించి ఎన్నో రకాలైన వస్తువులు సముద్రం ద్వారా లభిస్తున్నాయి. మనం నిత్యం వాడే ఇంటర్నెట్ కూడా సముద్రం అంతర్భాగంలో ఏర్పాటు చేసిన కేబుల్స్ ద్వారా వస్తూ ఉంటుంది.కెరటాలు, అలలు.. విస్తారమైన మత్స్య సంపదకు నిలయమైన సముద్రాలలో ఇప్పుడు వైరస్ కలకలం నెలకొంది. ఈ వైరస్ కు అట్లాంటిక్ సముద్రం కేంద్రంగా మారింది. ఈ సముద్రంలో ప్రయాణం సాగిస్తున్న ఒక క్రుజ్ నౌక లో వైరస్ కలకలం సృష్టిస్తోంది. అందులో ఇద్దరు భారతీయులు కూడా ఉండడం ఆందోళన కలిగిస్తుంది. అట్లాంటి సముద్రంలోని కానరీ ఐలాండ్స్ కు ప్రయాణిస్తున్న నౌకలో అంట అనే వైరస్ కలకలం రేపుతోంది. 149 మంది ప్రయాణికులు ఈ ఓడలో ప్రయాణిస్తున్నారు. వైరస్ వల్ల ఇప్పటికే ముగ్గురు చనిపోయారు. మరో 8 మందికి వైరస్ సోకినట్టు సమాచారం. ఈ ఓడలో ఇద్దరు భారతీయులు ప్రయాణిస్తున్నారు. వారికి సంబంధించిన సమాచారం ఇంతవరకు లేదు. ఈ ఓడలో దాదాపు 23 దేశాలకు సంబంధించిన ప్రయాణికులున్నారు. ఎలుకల ద్వారా ఈ వైరస్ సోకుతూ ఉంటుంది. తీవ్రమైన వ్యాధులకు గురైన ఎలుకలలో ఈ వైరస్ ఉంటుంది. ఇది అంటువ్యాధి లాగా వ్యాపిస్తుంటుంది. ఆ ఓడలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు కూడా ఈ వైరస్ దొరికింది. అలసట.. జ్వరం.. కండరాల నొప్పి.. భరించలేని దగ్గు.. ఊపిరి తిత్తులలో నీరు చేరడం ఈ వ్యాధి లక్షణాలు. ఈ వ్యాధి సోకితే బతకడం కష్టమని వైద్యులు అంటున్నారు. ఈ కేసులు పెరిగే ప్రమాదం ఉందని ప్రపంచ వైద్య ఆరోగ్య సంస్థ అంచనా వేస్తోంది.

# బండి సంజయ్ కొడుకుపై పోక్సో కేసు

## లైంగిక వేధింపుల వివాదంలో బండి భగీరథ్

**దశ, రంగారెడ్డి:** కేంద్ర హోం మంత్రి బండి సంజయ్ కొడుకు భగిరథ్ పై పోక్సో కేసు నమోదు అయింది. తమ 17 ఏళ్ల మైనర్ బాలికకు మద్యం తాగించి అత్యాచారానికి పాల్పడ్డాడని బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేసారు. మొయినాబాద్ ప్రాంతంలోని ఫార్మ్ హౌజ్తో పాటు మరో రెండు ప్రాంతాల్లో అత్యాచారం జరిగినట్లు ఫిర్యాదు లో పేర్కోన్నారు. బండి సంజయ్ కొడుకు కారణంగా రెండు సార్లు తమ కూతురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని బాలిక తల్లిదండ్రుల ఆరోపణ. సెక్షన్ 11, 12 ఆఫ్ పోక్సో యాక్ట్ (మైనర్ బాలికపై లైంగిక వేధింపులు), బీఎన్ఎస్ యాక్ట్ 74, 75 సెక్షన్ల కింద బండి భగీరథ్ పై కేసులు పెట్ బసీరాబాద్ పోలీసులు నమోదు చేసారు.



### హనీ ట్రాప్ అంటున్న భగీరథ్


తెలంగాణ రాజకీయాల్లో మరో కలకలం. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తాయి. ఒక మైనర్ బాలికపై లైంగిక వేధింపులు, అత్యాచారం జరిగినట్టు సమాచారం అందడంతో పోలీసులు రంగంలోకి దిగారు. చట్టపరమైన నిబంధనల ప్రకారం, బాధితురాలు మైనర్ కావడంతో ఫోక్సో చట్టం కింద నమోదు చేశారు. అందిన సమాచారం ప్రకారం, ఈ ఘటనలో బాధితురాలు కేవలం 17 సంవత్సరాల వయసు ఉన్న బాలిక. భగీరథ్ సదరు బాలికకు మద్యం తాగించి, తనపై అత్యాచారం చేసినట్టు ఫిర్యాదులో బాధితురాలు పేర్కొంది. మొయినాబాద్లోని ఒక ఫామ్ హౌజ్‌తోపాటు మరో రెండు ప్రాంతాల్లో జరిగినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడానికి వచ్చినప్పుడు పేట్ బషీర్‌బాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. నిన్న అర్ధరాత్రి సుమారు 6 గంటలపాటు పోలీస్ స్టేషన్ వేదికగా హైడ్రామా నడిచింది. నిందితుడు కేంద్రమంత్రి కుమారుడు కావడంతో పోలీసులు తీసుకోవడానికి మొద వెనుకడుగు వేశారని ఆరోపణలు వచ్చాయి. అయితే బాధితుల ఒత్తిడి మేరకు పోలీసులు ఫిర్యాదు స్వీకరించారు. అయితే ఇదంతా హనీ ట్రాప్‌ను బండి భగీరథ్ కేసు నమోదు చేశారు. కరీంనగర్ టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం చాట్ల అన్వి అనే యువతి తనతో స్నేహం పేరుతో పరిచయం పెంచుకుందని, ఆ పరిచయంతో ఆమె తన కుటుంబ వేడుకలకు, గ్రూప్ మీటింగ్స్‌కు ఆహ్వానించేంది. కొన్ని పవిత్ర స్థలాలకు కూడా వెళ్లినట్టు సమాచారం. అయితే కొంత కాలం తర్వాత తన అసలు రంగును బయటపడిందని, చాట్ల అన్వి, ఆమె తల్లిదండ్రులు తన పెళ్లి విషయంలో ఒత్తిడి తీసుకువచ్చినట్టు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదన తిరస్కరించంతో వారు బెదిరంపులకు దిగారు. ఒక వేళ తమ మాట వినకపోతే, వేధింపులు, శారీరక సంబంధం పెట్టుకున్నాడనే తప్పుడు ఆరోపణలతో క్రిమినల్ కేసులు పెడతామని వారు హెచ్చరించినట్టు ఫిర్యాదులో ఉంది. ఈ క్రమంలో భయపడిన భగీరథ్, ఆరోపణల నుంచి తప్పించుకోవడానికి మొదట అన్వి తండ్రికి యాభై వేల నగదు ఇచ్చామన్నారు. అయితే వారు అంతటితో ఆగకుండా తమ డిమాండ్‌ను ఐదు కోట్లకు పెంచారని తెలిపారు. ఆ డబ్బు ఇవ్వకుంటే అన్వి తల్లి ఆత్మహత్య చేసుకుంటుందని, ఆ నెపం భగీరథ్‌పైనే వేస్తామని వారు బెదిరించినట్టు పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ద్వారా తెలుస్తోంది.

# ముఖ్యమంత్రి విజయ్

## తమిళనాడు సీఎంగా టీవీకే అధినేతను నియమిస్తూ గవర్నర్ ఆర్లేకర్ ఉత్తర్వులు

## నేటి ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం

చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రిగా సి.జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైంది. తనకు మద్దతిచ్చే పార్టీల సమ్మతి లేఖలతో నాలుగోసారి శనివారం సాయంత్రం గవర్నర్ ఆర్లేకర్‌ను కలిసిన విజయ్.. సుమారు గంటన్నరపాటు ఆయనతో చర్చించారు. అనంతరం 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 ప్రకారం విజయ్‌ను ముఖ్యమంత్రిగా నియమిస్తున్నాను' అంటూ విజయ్‌కు గవర్నర్ ఉత్తర్వు ప్రతిని అందించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేసుకునేలా అనుమతిచ్చారు. ఈ నెల 13 నాటికి అసెంబ్లీలో బలనిరూపణ ద్వారా మెజారిటీ చూపాలని విజయ్‌తో పాటు వెంట వచ్చిన మిత్రపక్షాల ప్రతినిధులకు గవర్నర్ సూచించారు. దీంతో చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో విజయ్ ప్రమాణ స్వీకార వేడుకకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. సీఎం సహా కొందరు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసేలా టీవీకే ప్రణాళికలు రచిస్తోంది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరుకానున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. తమిళనాడు అసెంబ్లీ ఫలితాలు ఈ నెల 4న వెలువడగా, 108 స్థానాలతో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఏర్పాటుకు సరిపడా సంఖ్యాబలం లేనందున ఇన్నాళ్లుగా ప్రతిష్టంభన ఏర్పడింది. చిన్నపార్టీలతో చర్చోపచర్చల తర్వాత శనివారం మధ్యాహ్నానికల్లా మ్యాజిక్ ఫిగర్ (118) కంటే ఎక్కువే.. మొత్తంగా 120 మంది ఎమ్మెల్యేల బలాన్ని కూడగట్టుకుంది. విజయ్ గెలిచిన రెండు సీట్లనూ ఒకే వ్యక్తిగా లెక్కించడంతో టీవీకే వాస్తవబలం 107గా ఉంది. తాము గెల్చుకున్న 5 స్థానాల మద్దతుపై కాంగ్రెస్ ముందే ప్రకటన చేయగా, ఆనక సీపీఐ (2), సీపీఎం (2) సైతం సమ్మతి ప్రకటించాయి. 2 సీట్లు గెల్చుకున్న వీసీకే శుక్రవారం మద్దతు ప్రకటించి, శనివారం లేఖ ఇచ్చింది. తాజాగా ఐయూఎంఎల్ కూడా తాము గెల్చిన 2 సీట్లతో ప్రభుత్వ ఏర్పాటుకు సహకరిస్తామని లేఖ ఇచ్చింది. వెరసి, విజయ్ బలం 120కి పెరిగింది.



నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మాందాపూర్ నిర్వహిస్తున్న వీరభద్ర స్వామి ఉత్సవాలు, బొడ్రాయి వేడుకల్లో భాగంగా ఈ రోజు శివాలయంలో కొత్త ధ్వజస్తంభం నిలబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జూపల్లి అరుణ్ వచ్చి పూజలు నిర్వహించారు.

## మాజీ మంత్రి గంగుల హౌస్ అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి**

గంగుల కమలాకర్ నివాసం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఆయనను ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా నిరోధించారు. అదే సమయంలో పలువురు నాయకులు, కార్పొరేటర్లను కూడా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. దీంతో నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులతో గంగుల వాగ్వాదనికి దిగడంతో పోలీసులు అయన ను అరెస్టు చేసి తరలించారు.

## మూసీ నది సుందరీకరణకు ముహూర్థం ఖరారు

**మొదటి పేజీ తరువాయి**

ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువగా ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని కేబినెట్ సబ్ కమిటీ సూచించింది. మరోవైపు ఆగస్టు నెల నుంచి పనులను ప్రారంభించి.. 2027 డిసెంబర్ నాటికల్లా పూర్తిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టు ప్రజా భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, వారి ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రాజెక్టును రూపొందించాలని అధికారులకు స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రాజెక్టు అలైన్‌మెంట్‌లో మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా చూడాలని అధికారులకు స్పష్టం చేసింది. మరోవైపు మొత్తం 55 కిలోమీటర్ల మేరకు మూసీ ప్రాజెక్టును చేపడుతున్నారు. 5 దశల్లో ఈ ప్రాజెక్టు పనులు జరగనున్నాయి. తొలి దశలో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌ల నుంచి బాపుఘాట్ వరకూ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రాజెక్టులో భాగంగా మూసీ నదిలోని చెత్తను తొలగిస్తారు. రివర్ బెడ్ ప్రొఫైలింగ్ చేపడతారు. రిటైనింగ్ వాల్స్, రెండు వైపులా రహదారులు, మురుగు కాలువలు, బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపడతారు. డిసెంబర్ 2027 నాటికల్లా ప్రాజెక్టును పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతోంది

## మూసీలో పడిపోయిన మహిళను కాపాడిన హైడ్రా

**మొదటి పేజీ తరువాయి**

వినపడలేదు. శనివారం ఉదయం 10 గంటల తర్వాత స్థానికులు గుర్తించారు. బయటకు తీయడానికి అవకాశం లేకపోవడంతో హైడ్రా కంట్రోల్ రూమ్ నంబర్ 90001 13667 కు ఫోన్ చేసి స్థానికులు సమాచారం ఇచ్చారు. స్వామి (DRF రెస్క్యూ ఇంచార్జి) టీమ్ 16 అంబర్‌పేట్‌తో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. హైడ్రా సహాయక చర్యలు జరుగుతుండగానే ఫైర్ సిబ్బంది కూడా అక్కడకు చేరుకున్నారు. పెద్ద నిచ్చెన సహాయంతో డీఆర్ఎఫ్ బృందం సభ్యులు కిందకు దిగి మూసీలో ప్రాణభయంతో కొట్టుమిట్టాడుతున్న మహిళను కాపాడారు. అనంతరం ఆమెను కుటుంబ సభ్యులు, స్థానిక పోలీసులకు అప్పగించారు. పొరపాటున జారి పడిపోయినట్టు ఆమె చెప్పారు. భర్త లేదని యిద్దరి పిల్లలతో అక్కడే ఉంటున్నా అని ఆమె చెప్పారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను హైడ్రా సిబ్బంది రక్షించిన తీరును స్థానికులు అభినందించారు.

## బీసీ కులగణన చేపట్టాలని వీహెచ్ నిరసన దీక్ష

**మొదటి పేజీ తరువాయి**

బీసీల అభ్యున్నతి జరగాలంటే, ముందుగా వారి జనాభా ఎంత ఉందో స్పష్టంగా తెలియాలని వీహెచ్ వాదిస్తున్నారు. జనగణనలో బీసీ కులాలను కూడా లెక్కించడం ద్వారానే విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన న్యాయం జరుగుతుందని చెబుతున్నారుమే 8వ తేదీ లోపు ఈ విషయంలో స్పష్టత ఇచ్చిన తర్వాతే ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు రావాలని వీహెచ్ గతంలోనే అల్టిమేటం ఇచ్చారు. ఈ లోపు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం, తాను రాసిన లేఖలకు జవాబు లేకపోవడంతో ఆయన ఈరోజు దీక్షను ప్రారంభించారు. కేవలం బీసీల హక్కుల కోసమే ఈ పోరాటమని ఆయన స్పష్టం చేశారు.

## సైబర్ నేరాల్లో.. హైదరాబాద్ టాప్

**మొదటి పేజీ తరువాయి**

తర్వాత హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచింది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయనే ఆశతో సామాన్యులు సైబర్ మాయగాళ్ల చేతిలో చిక్కి కోట్లాది రూపాయలు నష్టపోతున్నారు. సైబర్ నేరాల్లో నగరం దేశంలోనే మూడో స్థానంలో ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నగరంలోని బహిరంగ ప్రదేశాలు, రద్దీ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులపై వేధింపులు అధికమవుతున్నాయి. 2024లో నగరంలో 149 లైంగిక వేధింపుల కేసులు, 358 అత్యాచార కేసులు నమోదయ్యాయి. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తల వ్యాప్తిలో కూడా హైదరాబాద్ దేశంలోనే తొలి స్థానంలో నిలవడం గమనార్హం.నేరాలు భారీగా నమోదవుతున్నప్పటికీ, వాటిపై ఛార్జిషీట్లు దాఖలు చేయడంలో మాత్రం జాప్యం జరుగుతోందని నివేదిక పేర్కొంది. 2024లో నమోదైన మొత్తం నేరాల్లో కేవలం 56.9 శాతం కేసుల్లోనే ఛార్జిషీట్లు దాఖలయ్యాయి. పెరుగుతున్న ఈ నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు

**మొదటి పేజీ తరువాయి**

చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.